క్లుప్తంగా

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

భువనగిరి : పట్టణ కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు బుధవారం రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పడమటి జగన్మోహన్‌రెడ్డి, కార్యదర్శి ఆగేశ్వర్‌రావు, కోశాధికారి వేమూరి అశోక్‌కుమార్, అసిస్టెంట్ గవర్నర్ చెన్న లక్ష్మణ్, మాజీ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్‌రావు, డైరెక్టర్లు దేవేంద్రచారి, హరికిషన్ పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలని వినతి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో అనుమతి లేకుండా టపాకాయలు, కాకర్స్ విక్రయిస్తున్న దుకాణదారులపై తక్షణమే చర్య తీసుకోవాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో బుధవారం డిప్యూటీ తహసీల్దార్ ప్రణయ్‌కుమార్, ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి, ఫైర్ ఎస్ఐ సాయి దీపక్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌లకు వినతి పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అవిశెట్టి అవిలుమల్లు, గుండగోని రామచంద్రు, బయ్యని రాజు, శ్రీనివాస్ గౌడ్, పురుగుల నర్సింహ, నిమ్మల నరేష్ పాల్గొన్నారు.

మత్స్యకార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

చౌటుప్పల్ : మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా చైర్మన్ పాశం సంజయ్‌బాబు ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొల్పుల హరినాథ్, ఇండ్ల వెంకటేష్, రవితేజ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం, వీవీ ప్యాట్లపై అవగాహన

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మహబూబ్‌పేట గ్రామంలో ఈవీఎం, వీవీ ప్యాట్లపై బుధవారం బూత్‌స్థాయి అధికారులకు అవగాహన కల్పించారు. ఈ ఈ కార్యక్రమంలో ఏపీఎమ్ సుధాకర్, వీఆర్‌ఏ శ్యామల, భువనగిరి స్వామి, సర్పంచ్ ఆరె స్వరూప మల్లేష్ గౌడ్, ఉపసర్పంచ్ పల్లెపాటి ప్రభాకర్, మచ్చ విఘ్నేశ్వర్, గాజుల రఘుపతి, మారబోయిన రాములు పాల్గొన్నారు.

పీఏసీఎస్ మాజీ చైర్మన్ మృతి


వలందాస్ పాపయ్య (ఫైల్)

తుర్కపల్లి: మండల పరిధిలోని రుస్తాపూర్ గ్రామానికి చెందిన సింగిల్ విండ్ మాజీ చైర్మన్ వలందాస్ పాపయ్య (61) బుధవారం మృతి చెందాడు. పాపయ్య మృతికి మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, టీపీసీసీ అధికార ప్రతినిధి బోరెడ్డి అయోధ్యరెడ్డి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సంతాపం తెలిపారు.

హాస్టల్ విద్యార్థులకు వసతులు కల్పించాలి

భువనగిరిటౌన్ : హాస్టల్ విద్యార్థులకు వసతులు కల్పించాలని టీఎస్ఎస్ఎఫ్ భువనగిరి పార్లమెంట్ అధ్యక్షుడు ఆరెపల్లి రాము డిమాండ్ చేశారు. బుధవారం టీఎస్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్టీ హాస్టల్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చాలీచాలని అన్నం, కూర పెడుతున్నారని విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మాటూరి శ్రీనివాస్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సిద్దగోని ధనంజయ గౌడ్, సైదులు, సాయి చరణ్ పాల్గొన్నారు.

ఘనంగా కార్గిల్ విజయ్ దివస్

భువనగిరి : పట్టణంలోని వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో బుధవారం కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా వాత్సల్య డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్గిల్ యుద్ధంలో ప్రాణాలర్పించిన జవాన్లకు నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నవీన్, ప్రవీణ్ కుమార్, మల్లారెడ్డి, రమేష్, శ్రావణ్‌రెడ్డి, శ్యామ్‌కుమార్, సురేష్ పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

ఆత్మకూరు(ఎం): దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల 1న యాదగిరిగుట్టలో నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొడిదల నరేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిరిపురం శ్రీను, దివ్యాంగులు గుడి ధనుంజయ్ గౌడ్, బొబ్బల పద్మారెడ్డి, బత్తుల స్వామి, ముత్యాల మల్లేష్, మందుల రాజయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

వైద్యారోగ్య శాఖ కార్యక్రమాల నమోదుకు పోర్టల్

భువనగిరి: వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించిన అనేక కార్యక్రమాల నమోదుకు యూ విన్ పోర్టల్ తీసుకువచ్చినట్లు డీఎంహెచ్ఓ మల్లికార్జున్‌రావు తెలిపారు. బుధవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు యూ విన్ పోర్టల్‌పై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోర్టల్‌లో వ్యాధి నిరోధక టీకాలు, గర్భిణుల వివరాలు, 5 సంవత్సరాలలోపు పిల్లలకు వేసే టీకాల వివరాలను నమోదు చేయవచ్చని చెప్పారు. ఈ పోర్టల్‌లో పొందుపర్చిన వివరాల ప్రకారం చిన్నపిల్లలకు టీకాలు వేసే కార్యక్రమాన్ని ఈ నెల 28న నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో యూవిన్ ప్రోగ్రాం రాష్ట్ర మేనేజర్ ఫణీంద్ర డాక్టర్ వినోద్, పరిపూర్ణాచారి, సుమన్‌కళ్యాణ్, పాపారావు, యశోధ పాల్గొన్నారు.

గురుకులానికి దారేది?

- మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల వెళ్లేందుకు పొలాల మధ్య ఉన్న గుంతల రోడ్డే దిక్కు
- వర్షాలు పడుతుండడంతో జలమయంగా మారిన రహదారి
- ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది


గురుకుల పాఠశాలకు వెళ్లే దారిలో ప్రవహిస్తున్న వరద నీరు

మోటకొండూర్: అన్ని సౌకర్యాలు ఉన్న ప్రాంతాల్లో ఏర్పాటు చేయాల్సిన గురుకులాలను ఎక్కడో మారుమూలన అందుబాటులో ఉన్న భవనాల్లో ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఇందుకు మండల కేంద్రానికి 2కిలోమీటర్ల దూరంలో ఉన్న అద్దె భవనంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలే నిదర్శనం. ఈ గురుకుల పాఠశాలను 2017లో ప్రారంభించారు. ప్రస్తుతం ఐదు నుంచి పదోతరగతి వరకు పాఠశాల అలాగే ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాల తరగతులు నిర్వహిస్తున్నారు. మొత్తం ఈ గురుకులంలో 590మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ గురుకుల పాఠశాలకు వెళ్లేందుకు పొలాల మధ్య ఉన్న గుంతల రోడ్డే దిక్కు. చాలా ఇరుకుగా గుంతలమయంగా ఉన్న ఈ రోడ్డుపై విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ, అధ్యాపకులు వెళ్లిరావాలన్నా, గురుకులంలోని విద్యార్థులకు అవసరమైన నిత్యావసరాలు తీసుకువెళ్లే వాహనాలు వెళ్లాలన్నా కనీస రహదారి సౌకర్యం లేదు.

రోడ్డు జలమయం..

ఈ గురుకులానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వెళ్లాలంటే మండల కేంద్రం నుంచి రెండు కిలోమీటర్లు పొలాల మధ్య మట్టి రోడ్డుపై వెళ్లాల్సి ఉంది. అయితే ఇటీవల ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో పొలాల నుంచి వచ్చే వరద నీరంతా రోడ్డుపై పారుతుండడంతో పాఠశాలకు వెళ్లే రోడ్డంతా జలమయంగా మారింది. దీంతో పాఠశాలకు వెళ్లేందుకు ఉపాధ్యాయులతో పాటు సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి పాఠశాలకు వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేయించడంతో పాటు మండల కేంద్రంలో పాఠశాల నిర్మించేందుకు స్థలం కేటాయించి పాఠశాల భవనాన్ని నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



మండల కేంద్రం నుంచి పాఠశాలకు వెళ్లే దారి అధ్వానంగా ఉంది. వర్షం పడితే రోడ్డంతా జలమయంగా మారుతుండడంతో ఇబ్బందులు పడుతున్నాం. చాలా సార్లు స్కూటీపై నుంచి పడిపోయిన సందర్భాలు ఉన్నాయి.

– సృజన, పాఠశాల హెల్త్ సూపర్‌వైజర్

భయపడుతూ వెళ్లాల్సి వస్తోంది



పాఠశాలలో వంట వండటానికి ఉదయం 5గంటలకు వెళ్లి సాయంత్రం తిరిగి 7గంటలకు వస్తాను. వర్షాకాలం రోడ్డంతా వర్షపు నీటితో ఉండడంతో భయపడుతూ పాఠశాలకు వెళ్లాల్సి వస్తోంది. ఇటీవల వంట సమాను తెచ్చే ఆటో దిగబడడంతో మరో ఆటో పిలిపించాల్సి వచ్చింది.

– గౌస్య, పాఠశాల సిబ్బంది

గ్రామాల్లో 'స్వచ్ఛ భారత్' బృందం పర్యటన


ధర్మోజిగూడెం పాఠశాలలో ఉన్న మరుగుదొడ్ల పరిస్థితులను పరిశీలిస్తున్న బృందం సభ్యులు

చౌటుప్పల్: చౌటుప్పల్ మండలంలో బుధవారం స్వచ్ఛభారత్ మిషన్ గణాంక బృందం సభ్యులు పర్యటించారు. ఒక్కో సభ్యుడు ఒక్కో గ్రామం చొప్పున మండలంలోని ధర్మోజిగూడెం, కుంట్లగూడెం, నేలపట్ల, కాట్రేవు గ్రామాలకు వెళ్లారు. ఇళ్లు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, పంచాయతీ కార్యాలయాల్లో నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించారు. ఇంకుడు గుంతల పనితీరు చూశారు. పంచాయతీ కార్యాలయాల్లో రికార్డులను తనిఖీ చేశారు. సేకరించిన వివరాలను నివేదిక రూపంలో కేంద్రానికి పంపించనున్నట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా గ్రామాల్లో ఏర్పాట్లను డీపీఓ సునంద, డీఎల్పీఓ సాధన పర్యవేక్షించారు. కార్యక్రమంలో గణాంక బృందం సభ్యులు సాయి, నరేందర్, ప్రవల్లిక, మధు, ఎంపీడీఓలు సందీప్‌కుమార్, బాలశంకర్, సర్పంచ్‌లు, ఎంపీఓలు, సెక్రటరీలు పాల్గొన్నారు.

గుంతలరోడ్లపై నాట్లు వేసి నిరసన


నాట్లు వేసి నిరసన తెలుపుతున్న నాయకులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో గుంతలమయంగా మారిన రోడ్లపై బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు అవిశెట్టి అవిలుమల్లు మాట్లాడుతూ అంబేద్కర్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ మీదుగా కొత్త బస్టాండ్ వరకు ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండగోని రామచంద్రు, పురుగుల నర్సింహ్మ, ఉయ్యాల అంజయ్య, కారుపోతుల వెంకన్న, నిమ్మల శ్రీనివాస్, పట్వారి అంజయ్య, అవిశెట్టి కిరణ్, నిలిగొండ మత్స్యగిరి, బందెల రవి, ఎండీ.అబ్బాస్, నరేందర్, బొడిగె శ్రీను పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం


పార్టీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం నీర్నెముల గ్రామానికి చెందిన పలువురు నార్కట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశ పెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధపార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పార్టీలో చేరిన వారిలో చిప్పలపల్లి రామచంద్రం, పరశురాములు, ఉపేందర్, లక్ష్మయ్య, పెంటయ్య, మురళీ, లక్ష్మయ్య, మల్లయ్య, అంజయ్య, ముత్యాల ముత్తయ్య, నర్సింహ, స్వాతి, మణెమ్మ ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కన్నెబోయిన బలరాం, పిట్ట క్రిష్టారెడ్డి పాల్గొన్నారు.

టికెట్ ఎవరికి ఇచ్చినా గెలిపించుకుంటాం


సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ నుంచి టికెట్ ఎవరికి ఇచ్చినా గెలిపించుకుంటామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం అన్నారు. పట్టణ కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంభం అనిల్ కుమార్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన, తాము మాత్రం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతామన్నారు. కొందరూ పార్టీలోనే ఉంటూ కోవర్టు రాజకీయాలు చేస్తూ పార్టీ ఓటమికి పాల్పడుతున్నారన్నారు. పోచంపల్లి మాజీ జెడ్పీటీసీగా, ప్రస్తుతం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడిగా విశేష సేవలందిస్తున్న బీసీ సామాజికవర్గానికి చెందిన పాక మల్లేశ్‌యాదవ్‌కు డీసీసీ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మాణం చేసి అధిష్టానానికి పంపించామని పేర్కొన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహా రెడ్డి, గునిగంటి రమేశ్, కౌన్సిలర్ భోగ భానుమతివిష్ణు, బండారు ప్రకాశ్ రెడ్డి, మెరుగు శశికళ, సూరెపల్లి రమేశ్, గునిగంటి వెంకటేశ్,భోగ స్వామి, రావుల అనిల్, కుక్క కుమార్, చేరాల సుధీర్, కృష్ణారెడ్డి, యతీనందం, న రేశ్ బాలరాజు, మహేందర్, శ్రీనివాస్, బాబు, గణేశ్, మహేశ్, చందు, లింగం, దానయ్య పాల్గొన్నారు.


పొంగుతున్న వాగులు.. అలుగుపోస్తున్న చెరువులు


తుర్కపల్లి : అలుగు పోస్తున్న సముద్రం చెరువు


ఆత్మకూరు(ఎం)లో అలుగు పోస్తున్న వీరుల చెరువు


అడ్డగూడూరు : వేల్దేవి వద్ద బ్రిడ్జి పైనుంచి ప్రవహిస్తున్న నక్కల వాగు


బీబీనగర్ : వరద నీటిని పరిశీలిస్తున్న సీఐ, ఎస్ఐ,


మోత్కూరు : నిండిన మోత్కూరు పెద్ద చెరువు

భూదాన్‌పోచంపల్లి : అల్పపీడన ప్రభావంతో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని చెరువులు నిండి జలకళను సంతరించుకున్నాయి. బుధవారం పోచంపల్లి, రేవనపల్లి, ముక్తాపూర్, ఇంద్రియాల, పెద్దరావులపల్లి చెరువులు నిండి అలుగు పోస్తున్నాయి. జూలూరు, పెద్దరావులపల్లి గ్రామాల వద్ద మూసీ పరవళ్లు తొక్కుతుంది. లోలెవల్ బ్రిడ్జి పై నుంచి మూసీ వరద ప్రవహిస్తుండడంతో బుధవారం ఈ మార్గంలో వాహనాలు వెళ్లకుండా అధికారులు రాకపోకలను నిలిపివేశారు.

మోత్కూరు : గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మండలంలోని మూసీ, బిక్కేరు వాగులు బుధవారం ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మోత్కూరు పెద్ద చెరువు నిండి జలకళను సంతరించుకుంది. అమ్మనబోలు, పొడిచేడు గ్రామాల బ్రిడ్జి వద్ద మూసీ నది పరవళ్లు తొక్కుతుంది. మున్సిపల్ రోడ్లన్నీ అధ్వానంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని వీరుల చెరువు బుధవారం అలుగు పోసింది. బిక్కేరు వాగు దాటడానికి ప్రయత్నాలు చేయవద్దని సమీప గ్రామాల ప్రజలను అధికారులు హెచ్చరిస్తున్నారు. పలు పత్తి పంటలు నీట మునిగాయి. బిక్కేరువాగు వద్ద బారికేడ్లను ఏర్పాటు చేసి బందోబసు నిర్వహించారు.

అడ్డగూడూరు : మండలంలోని బిక్కేరు, మూసీ వాగులు బుధవారం ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ధర్మారం గ్రామ చెరువు అలుగు పోస్తుడడంతో లక్ష్మిదేవికాల్వ–ధర్మారం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వేల్దేవి గ్రామం నుంచి చౌల్లగూడెం వద్ద గల లో లెవల్ బ్రిడ్జిపై వరద ప్రవహిస్తుండంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

తుర్కపల్లి : మండలంలోని చిన్నలక్ష్మపూర్ గ్రామ శివారులో ఉన్న సముద్రం చెరువు బుధవారం అలుగు పోసింది. చెరువు అలుగు పోస్తుండడంతో యువకులు చెరువు మత్తడిపైన సందడి చేస్తున్నారు.

నిలిచిన రాకపోకలు

బీబీనగర్: మండలంలోని రుద్రవెల్లి గ్రామం వద్ద గల మూసీ నది వంతెనపై నుంచి వరద నీరు ప్రవహిస్తుండడంతో బుధవారం రాకపోకలను నిలిపివేశారు. సీఐ సత్యనారాయణ, ఎస్ఐ యుగేందర్, ఆర్ఐ వెంకటరెడ్డిలు బ్రిడ్జిని పరిశీలించారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి


కంపెనీ యాజమాన్యంతో మాట్లాడుతున్న గూడూరు నారాయణరెడ్డి

భువనగిరి : కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, బీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు రాజీరెడ్డి అన్నారు. మండలంలోని వడాయిగూడెం గ్రామ పరిధిలోని తిరుమల హైచరీస్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై యాజమాన్యంతో బుధవారం చర్చలు జరిపారు. కంపెనీలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేసేందుకు యాజమాన్యం అంగీకరించిందని నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ మేనేజర్ రాములు, హెచ్ఆర్ క్రాంతి, జనరల్ మేనేజర్ అయిలయ్య, బీఎంఎస్ యూనియన్ కార్యదర్శి జోగిరెడ్డి,శ్రీనివాస్, పెంటయ్య, వెంకటేష్, రాజు, మమత, అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా రాంజీనాయక్ చౌహాన్

రాజాపేట : కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని పుట్టగూడెం గ్రామానికి చెందిన రాంజీ నాయక్ చౌహాన్‌ను నియమిస్తూ బుధవారం ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బిల్లయ్య నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డిలు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తన నియామకానికి కృషి చేసిన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

యాదగిరిగుట్ట రూరల్: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎంపీడీఓ కారం ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని వంగపల్లి గ్రామంలో హరితహారం మొక్కలను నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటికి రెండు మొక్కలను పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కానుగు కవిత బాలరాజ్ గౌడ్, ఉపసర్పంచ్ రేపాక స్వామి, ఎంపీటీసీ రేపాక మౌనిక, సంధ్య, మహేష్, రజిని, మహేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

వలిగొండ : మండలంలోని కంచనపల్లికి చెందిన రేసు అంజమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.30వేల ఆర్థికసాయాన్ని బుధవారం బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో పెద్దిటి సత్తి రెడ్డి, డేగల పాండు, గంగారం రమేష్, కొమిరెల్లి బాలకృష్ణారెడ్డి, జంగయ్య, శివ, నర్సింహ, నవీన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని 12వ వార్డుకు చెందిన బిట్ల సిద్దమ్మకు రూ.46,500లు, సాయిని భవానీకి రూ.40వేలు, చిందం భద్రమ్మకు రూ.22,500ల చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులకు బుధవారం కౌన్సిలర్ దేవరాయ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి సీత శ్రవన్, వార్డు అధ్యక్షుడు దోర్నాల గణేశ్, బాలరాజ్, సీత పాండు, పున్న యాదగిరి, వనం కృష్ణ, పెండెం వెంకటేశ్, వెంకటేశ్, పాండు, రవి, శంకర్ పాల్గొన్నారు.

అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

అడ్డగూడూరు : అనుమానిత వ్యక్తులు కన్పిస్తే సమాచారం ఇవ్వాలని ఎస్ఐ నాగరాజు అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. మహిళలపై ఎవరైన వ్యక్తులు అసభ్యంగా ప్రవర్తించిన, సోషల్ మీడియా ద్వారా ఇబ్బందులు కలిగించిన హెల్ప్‌లైన్ నంబర్ 8712662662ను సంప్రదించాలన్నారు.

విద్యుదాఘాతంతో ఆవులు, గేదెలు మృతి

భువనగిరి : విద్యుదాఘాతంతో రెండు ఆవులు, రెండు గేదెలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అనంతారం గ్రామ పరిధిలో బుధవారం జరిగింది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు చేవెళ్ల శ్రీనివాస్‌రెడ్డి తన పశువులను మేత మేపుతుండగా ప్రమాదవశాత్తు ఎల్‌టీ లైన్ వైర్లు తెగిపడడంతో విద్యుత్ షాక్ గురై రెండు ఆవులు, రెండు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. పశువుల విలువ సుమారు రూ. 3 లక్షలు ఉంటుందని రైతు వాపోయాడు.

ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

భువనగిరి : పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బుధవారం బీఆర్ఎస్ నాయకుడు హీరేకార్ నాగరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, పార్టీ పట్టణ, ఏవీ కిరణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.

సుదగాని ఎట్టయ్యకు నివాళి

ఆలేరురూరల్ : మండలంలోని శర్బనాపురం గ్రామంలో సుదగాని ఎట్టయ్య 15వ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజు, నర్సింహులు, ఎంఏ ఎక్బాల్, దూపటి వెంకటేష్, సత్యరాజయ్య, ఎట్టయ్య, చంద్రకళ, జూకంటి పాల్, బుగ్గ నవీన్, రమేష్, రాజు, బాలరాజు పాల్గొన్నారు.

వరద నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

ఆలేరురూరల్ : మున్సిపాలిటీలో లోతట్టు ప్రాంతాల్లో వరద నీటి సమస్యలు తలెత్తకుండా మున్సిపల్ అధికారులు, సిబ్బంది చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. బుధవారం ఆలేరు 7వ వార్డులో మార్కెండేయ కాలనీలోకి వస్తున్న వరద జేసీబీతో కాలువ తీయించి వాగులోకి మళ్లించారు. 12వార్డులో డ్రెయినేజీలో తట్టిన చెత్తను తొలగింపజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం, అడెపు బాలస్వామి, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం

చౌటుప్పల్ : మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మున్సిపాలిటీ పరిధి లక్కారం గ్రామంలోని 7వ వార్డులో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు కాసర్ల మంజులశ్రీనివాస్‌రెడ్డి, కామిశెట్టి శైలజభాస్కర్, స్థానికులు పాశం సంజయ్‌బాబు, గుండెబోయిన వెంకటేష్, కుక్కల నర్సింహ్మ, గుండెబోయిన ఐలయ్య, రొండి నర్సింహ, దంటిక శంకర్, రామచంద్రయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి కేంద్రం అధిక ప్రాధాన్యం

చౌటుప్పల్ : వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని బీజేపీ కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. పట్టణ కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గురువారం ప్రధాని నరేంద్రమోదీ రైతులను ఉద్దేశించి నిర్వహించే వర్చువల్ సమావేశంలో రైతులు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, పాలకూర్ల జంగయ్య, కాసుల వెంకటేశం, చినుకని మల్లేశం, బండారు మహేందర్‌రెడ్డి ఉన్నారు.

గుంతల రోడ్డు వద్ద స్టాపర్ ఏర్పాటు

- అధికారులు పట్టించుకోకపోవడంతో స్పందించిన యువకులు


స్టాపర్‌ను ఏర్పాటు చేస్తున్న యువకులు

చౌటుప్పల్: చౌటుప్పల్– వలిగొండ ప్రధాన రోడ్డుపై ఏర్పడిన గుంతలతో వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పాలకవర్గం పట్టించుకోవడం లేదు. దీంతో స్థానికంగా ఉన్న యువకులు ఓ సిమెంట్ డీలర్ ఆధ్వర్యంలో భారతి సిమెంట్ కంపెనీ సమకూర్చిన రోడ్డు స్టాపర్‌ను బుధవారం ప్రమాదకర గుంతల ప్రాంతంలో ఏర్పాటు చేశారు. ఈమేరకు యువకులను వాహనదారులు అభినందించారు.

కొనసాగుతున్న సమ్మె


భువనగిరి : సమ్మెకు మద్దతు తెలుపుతున్న బీఎస్పీ నాయకులు

సాక్షి నెట్‌వర్క్ : గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె బుధవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా పంచాయతీ కార్మికులు నిరసన ర్యాలీలు నిర్వహించి భిక్షాటన చేశారు. సమ్మెకు పలువురు నాయకులు తమ మద్దతు తెలిపి మాట్లాడారు. పంచాయతీల్లో మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.22వేలు చెల్లించాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో పంచాయతీ కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాధికారత దిశగా దళితబంధు లబ్ధిదారులు

రామన్నపేట: దళితబంధు లబ్ధిదారులు ఆర్థిక సాధికారత సాధించే దిశగా పయనిస్తున్నారని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ అన్నారు. బుధవారం రామన్నపేట మండలంలోని కుంకుడుపాముల గ్రామంలో పర్యటించారు. దళితబంధు పథకం లబ్ధిదారుల మినీ డెయిరీ, జనరల్ స్టోర్, డయాగ్నోస్టిక్ సెంటర్‌ల నిర్వహణను, ట్రాక్టర్‌తో చేస్తున్న పొలం పనులను గమనించారు. ఆయన వెంట జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ బాల్‌సింగ్ ఉన్నారు.


కుంకుడుపాములలో దళితబంధు యూనిట్ పరిశీలిస్తున్న ఈడీ శ్యాంసుందర్

దైద రవీందర్‌కే టికెట్ ఇవ్వాలి


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

రామన్నపేట : నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ దైద రవీందర్‌కే ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మిర్యాల మల్లేశం డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ గ్రామశాఖల అధ్యక్షులు, కార్యకర్తలతో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంతో సంబంధం లేని కొంత మంది నాయకులు ఎన్నికలు సమీపిస్తున్న వేళ వచ్చి హడావిడి చేస్తూ కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనవెంట మండల మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు గాదె శోభారాణి, సింగనబోయిన జంగయ్య, పబ్బు వెంకటేష్, గోగు హరిప్రసాద్, రేపాక రమేష్, సహదేవ్, చిత్తలూరి మల్లేష్, మహేష్, అప్పం గోర్ఖెల్, బాలు, యాదగిరి, జగదీష్, వెంకటేశం, నగేష్, అచ్చాలు, స్వామి, సతీష్, అంజి, ధనుంజయ్, పరశురాములు, భిక్షం, రవి, శేఖర్, సైదాచారి, స్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

మోత్కూరు : ఈ నెల 30న మోత్కూరులోని ఆర్య వైశ్య భవన్‌లో నిర్వహించనున్న తెలుగు భాషా శతకం గ్రంథం ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజా భారతి సాహితి సంస్థ అధ్యక్షుడు దేవినేని అరవిందరాయుడు కోరారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు భాషా శతకం పుస్తకం ఆవిష్కరణకు సంబంధించిన ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా భారతి సంస్థ కార్యదర్శి గుమ్మడెల్లి వెంకన్న, గౌరవ అధ్యక్షులు ఎస్.ఎన్.చారి, కోశాధికారి జి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు వారాల యాదగిరి, గ్రంథ రచయిత మెరుగు మల్లేషం, మనోహరాచారి, హన్మంతు, వెంకటేశ్వర్లు, టి.ఉప్పలయ్య, రాజు, మనోహర్ పలువురు ప్రజాభారతి సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

29న సర్వసభ్య సమావేశం

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్‌బ్యాంకు సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 29న పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్ నిర్వహించనున్నట్లు బ్యాంకు సీఈఓ సీత శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సకాలంలో హాజరుకావాలని కోరారు.